# ఓపెన్ బ్లాంకెట్

గడియారం ఏడుగంటలు కొట్టింది. రీడింగురూమ్‌లో రౌండు టేబుల్ చుట్టూ మూడుకుర్చీలమీద ముగ్గురూ కూర్చున్నారు. ముగ్గురూ చదువుకొంటున్నారు. వాళ్లతలల పైన ఎలక్ట్రిక్ బల్బు కాంతివంతంగా వెలుగుతోంది. దాని చుట్టూ పసరుదోమలు గుంపులు గుంపులుగా మూగి గంతులు వేస్తున్నాయి.

టేబుల్ మీద చెల్లా చెదురుగా పుస్తకాలు పడవేసివున్నాయి.

చదువుతున్న రాము టక్కన చదువుఆపి "ఒరేయ్ అన్నాయి! గడియారం ఏడుగంటలా, ఎనిమిది గంటలా, కొట్టింది?" నిమ్మదిగా అడిగాడు "ఏడుగంటలేరా" తలెత్తకుండానే సమాధానం చెప్పాడు గోపాల్. "ఎనిమిది... నేను లెక్కపెడ్తే ఏడంటావేం? అయితే అర్ధగంటేనా అయింది మనంచదువుకు కూర్చొని గంటన్నరపై అయివుంటుంది. ఎంత సేపటినుండి చదువుతున్నా మంటావు? ఏమిటీ?"

"చలికాలం అలాగేవుటుంది లేరా. మనంచదవాల్సిన సబ్జక్టులన్నీ చదివినా, అర్ధగంటకూడా గడవలేదు.

"చూచివస్తాను, టైము ఎంత అయిందో" రాము లేచివెళ్ళబోయాడు. "వెళ్ళొద్దు— ఏడుగంటలే కొట్టింది. నేను లెక్కపెట్టాను." అన్నది పత్రికచదువుకొంటున్న శాంత అక్కయ్య. మరోచేత్తో వెళ్తున్న రామును పట్టుకుంది.

రాము మళ్లాతనసీటుకివచ్చి కూర్చున్నాడు. పుస్తకంలోకి చూడకుండానే యింగ్లీషుపోయమ్ చదువుతున్నాడు.

ఎదురుగావున్న కిటికీలోనుంచి చలిగాలివీస్తోంది. రాములేచివెళ్ళి కిటికీతలుపులువేసి తిరిగివచ్చికూర్చున్నాడు. కొద్దినిముషాలు గడిచాయి. "అరేయ్! అన్నాయి చూడ్రా" అంటుంటే" గోపాల్‌ని తట్టాడు.

## పేటేటి
## నారాయణ లోకమాన్య

అక్కయ్య కోప్పడుతుందేమోనని గోపాల్ తలన్నాత్రిప్పి చూడ్లేదు. రాముకు కోపంవచ్చి గోపాల్ గడ్డంపుచ్చుకొని తనవైపుకు త్రిప్పాడు.

"ఏమిట్రా రామూ నువ్వుమరీ మితిమీరి పోతున్నావు. నీవు చదవమంటే చదవవు. చదువుతున్న వాణ్ణి చెడగొడ్తావు." కాస్త కోపంగా అంది శాంత.

"అదికాదక్కా— నా పెన్ తీశావేమోనని.... స్కూలు నుండి వచ్చి పెట్టెలోపెట్టాను. మళ్ళీ చూస్తేకనపడలేదు. ఏమైనాతీశావేమో అడుగుదామని."

"అయినా రాత్రిపూటకలంతో నీకేంపనిరా?"

"రేపుకావాలిగా. రేపుజ్ఞాపకముంటుందోవుండదోఅని! మొన్న అలాగేఅయింది. కలంతీసుకున్నాను కదా అనుకున్నాను. తీరా పాఠం రాసుకుందామని చూస్తేలేదు. అందుకని అడిగాను. అసలు అది 'చీఫ్' కలం కూడాకాదు చాలా ఖరీదైయింది"

"'చీఫ్' ఏంటి? నీ మొఖం. 'చీప్' అనాలి." సరిదిద్దింది అక్కయ్య.

"ఎప్పుడూ నీవింతేనక్కా. ప్రతిదానికీ వంకలు పెడ్తుంటావు?"

"చెప్పందే తప్పులు ఎలాతెలుస్తాయి. ఒకసారిచెప్తే మరోసారి అయినా మాట్లాడేటప్పుడు సరిగా మాట్లాడవచ్చు— లేకుంటే అంతా నవ్విపోతారు."

"శాంతా... శాంతా... ఒక్కసారి యిలావచ్చి వెళ్ళమ్మా—" లోపలినుండి అమ్మకేక.

"ఆ... వస్తున్నా" శాంతలోపలికి వెళ్ళింది.

గోపాల్ పుస్తకంమూసి, "నీ కలంసంగతి నాకేం తెలుసురా?"

"అదికాదురా నీవలా చదువుతూంటే, నేను నిన్ను పలకరిస్తుంటే అక్కకు కోపం వస్తుందేమోనని ఆలాచెప్పేశాను."


"నాకు నిద్రవొస్తోందిరా"— రాముఅన్నాడుఒళ్ళువిరుచ్చుకొంటూ.

"నాకేం? వెళ్ళిపడుకో! అక్కయ్య వస్తుంది; లేవగొట్టి తీసుకవచ్చి చదివిస్తుంది

"చలివేస్తోంది. రేపు చదువుకుంటాను అనిచెప్పేస్తాను".

"అదిగో గడియారం గంటలు కొట్టుంది... అమ్మయ్య!... ఎనిమిది అన్నాడు గోపాల్.

"ఇప్పుడు ఎనిమిదే అయింది? పదిగంటలైనట్లుంది. నాకు నిద్ర



సువ్వీ! సువ్వాలి!!
ఉప్పలూరి వెంకట శ్రీనివాసరావు (విజయవాడ.)

# ★ ఉలెన్ బ్లాంకెట్ ★

తూలుతోంది... నేను వెళ్ళి పండుకుంటాను".

"అక్కయ్యతో చెప్పనా" కాస్త పెద్దగా కేక వెయ్య బోయ్యాడు గోపాల్.

"ఉస్...వద్దు — చదువుకుంటాలే". అంటూ పుస్తకం తెరచాడు.

ఒక్క లైను చదివేలోపుగా రెండుసార్లు ముందుకి తూలాడు. ఇక లాభం లేదని పుస్తకంమీద తలపెట్టి నిద్రపోయాడు.

గోపాల్ కి నిద్రవస్తున్నా అక్క ఏమంటుదోనన్న భయంకొద్దీ, చదువుతున్నది తెలియకపోయినా, ఏదో గొంతువిప్పి గొణుగుతూ చెప్తున్నాడు.

గొణుగుడు కొంత కొంత ఆగి, చదివినది తిరిగి చదవటం, ఒక్కొక్కసారి నిద్రతూలునుంచి తెప్పరిల్లి యింకాస్త బిగ్గరగా చదువుతుండటం జరుగుతోంది.

శాంత పిల్లగదిలోకి ప్రవేశించింది. "ఆహా, ఏంచదువురా?" వాడేమో పూర్తిగా నిద్రపోయ్యాడు. నీవేమో నిద్రతో తూలుతున్నావు. ఇక చాల్లే చదువు, లే— పక్కలువేశాను వెళ్ళిపడుకోండి".

"ఒరేయ్! రాము లేవరా, లే! పక్కమీద పడుకో" అంటూ రామూని మంచంమీద పడుకోబెట్టింది.

ఇద్దర్నీ ఒకేమంచంమీద పడుకోబెట్టి ఒకే వులెన్ బ్లాంకెట్ కప్పి బెడ్ లాంపువేసి, పెద్దలైటు తీసివేసి మరోగదిలోకి వెళ్ళిందశాంత.

గోపాల్ కు మెళుకువ వచ్చింది. బ్లాంకెట్ అంతా రాముగాడే కప్పుకున్నాడు. చలివాణికిస్తోంది. రాముకప్పుకున్న బ్లాంకెట్ నెమ్మదిగా చప్పుడు చెయ్యకుండా లాక్కొని తనొక్కడేకప్పుకొని, మరో ప్రక్కకు జరిగిపడుకున్నాడు. "వాడికిప్రాయశ్చిత్తం అంతేకావాల" అని మనస్సులో అనుకున్నాడు.

లేకుంటేవాడు ఎన్నిసార్లు తన నిద్రలో తలక్రింద దిండులాగి తన తలక్రింద వేసుకోలేదు? వాడి చలిలో వాణికిపోవాలి నాకెంత చలివేసిందో అప్పుడు తెలిసివస్తుంది అనుకొన్నాడు,

గోపాల్ కి నిద్రపట్టింది. రాముకు మెలుకువ వచ్చింది. వంటిమీద బ్లాంకెట్ లేదు. తిరిగి అదేపనిగా

తీసి ఒక్కడేకప్పుకొని మరొకప్రక్కగా జరిగి పడుకున్నాడు. మళ్ళీ తీస్తాడేమోనని అనుమానం తగిలి నెమ్మదిగా మంచందిగి, పెద్దమంచముమీదికిపోయి పడుకున్నాడు.

గోపాల్‌కు మెలకువవొచ్చింది. కప్పుకున్న బ్లాంకెటూ లేదు; పక్కమీద రామూ లేడు! పెద్దమంచంమీద పడుకున్నాడు. గోపాల్ లేచి వెళ్లి రాముకప్పుకున్న బ్లాంకెట్ తెచ్చి తనుకప్పుకొని నిద్రపొయ్యాడు.

గోపాల్ కళ్ళు తెరిచి చూచాడు తెల్లగా తెల్లవారింది. సూర్యోదయంకూడ అయింది. బ్లాంకెట్ మాత్రం పక్కమీద లేదు.

"ఓరి వెధవాయి ఎన్నిసార్లురా. మళ్ళీ తెచ్చి కప్పుకున్నావా" అనుకొంటూ పెద్దమంచం దగ్గరకు వెళ్ళాడు.

పెద్ద మంచంమీద వులెన్ బ్లాంకెట్ కప్పుకొని కాళ్లు ముడుచుకొని పడుకున్నాడు.

"బుద్ధివుండక్కర్లా — నాబ్లాంకెట్ ఎందుకు మళ్లీలాక్కొచ్చావు?" అంటూ నెత్తిన రెండు మొట్టాడు.

ఇంతలో శాంత ఆగదిలోకి వచ్చింది.

"అరేయ్ గోపాల్. ఏమిట్రా నీఅఘాయిత్యమూ, నువ్వు నూ! ఎందుకలాకొట్తావు?"

"చూడక్కా! లేకుంటేను- ఈ రామ్‌గాడు ఎన్నిసార్లంటావు; నేను కప్పుకున్న బ్లాంకెట్ లాక్కొచ్చేదని".

దుప్పట్లో మనిషి వొళ్ళువిరుచుకొంటూ మరోప్రక్కకుతిరిగి ఒత్తిగిలి పండుకున్నాడు.

"రాము కాదురా. మీ బావగారు. రాత్రి మెయిల్లో వచ్చారు. నేనే నీబ్లాంకెట్ తీశాను. చూడకుండా అలాకొట్టొచ్చా? తప్పు కదూ?"

"అదికాదక్కా......"

బావగారు లేచి "ప్రొద్దున్నే ఎవర్ని శాంతా కొట్టటం అంటున్నావు?"

"ఆఁ ఎవరోనండి. మనకు దేనికి? అయినా అడిగారుకాబట్టి చెప్తున్నా—ఓ బావగారు నిద్రపోతుంటే మరిది తెలియక కొట్టబొయ్యాడు- లేదు లేదు కొట్టేశాడు!

"ఎవరా బావ; "ఏమాకథ?" బావగారి ప్రశ్న.

"తమరే! యింకెవరు?" శాంత సమాధానం.

"అంటే? నాకు అర్థంకాలేదు నీవు చెప్పేది!"

"మిమ్మల్నే — జరిగిందేమిటంటే—గోపాల్ కప్పుకున్న బ్లాంకెట్ రాముతీసి కప్పుకున్నాడట. బ్లాంకెట్‌లోవున్నది రాము అనుకొని గోపాల్ మిమ్మల్ని కొట్టాడు. "మా యింట్లో వున్న వులెన్ బ్లాంకెట్ ఒక్కటే".

"నన్ను కొట్టాడా?"

"లేదు మొట్టాడు. రాత్రిప్రయాణం బడలికలో బాగా నిద్రపట్టి మీకేం తెలిసిందిగాదు".

రాముపరుగునవచ్చి "కాదండీ బావగారు, బావగారుకదా అని పరాచికానికి అలాచేసి వుంటాడు. అంతేనంటారా? "అంటూ ఛంగుఛంగున ఎగురుతూ లోనికి పారిపోయాడు.

అక్కా, బావా ఒకరిమొఖాలు ఒకరు చూచుకొని ఎందుకోపెదిమలు విప్పకుండా యిద్దరూనవ్వుకున్నారు. ★

నపుంసక తైలం
అంగనరములు బలహీనత చెంది చిన్నదైన తిరిగి యథాప్రకారమై పూర్తి సౌఖ్యమును అనుభవించుటకు 48ఏండ్లు ప్రఖ్యాతి చెందిన గ్యారంటీ మందు. 1 సీసా రూ 10/-లు. వి. పి. రూ 1-4-0
కావలసినవారు రు. 1/4 ముందుగా పంపేది.
డా॥ రత్నం సన్సు మెడికల్ హాల్, ములక పేటబిల్డింగ్స్, హైదాబాదు-దక్కన్

ఆరోగ్యముగా మరియు ఉత్సాహంగా ఉండండి




ఈనోస్ 'ఫ్రూట్‌సాల్ట్'
తాజా గుణము చిరకాలముండుటకుగాను పీసాలలో అమ్మబడును.
"ఈనో" మరియు "ఫ్రూట్ సాల్ట్" అను మాటలు రిజిస్టర్డు ట్రేడ్ మార్కులు